ఆటపాటలతో విద్యనందించాలి


వరంగల్: సుందరయ్యనగర్‌లో ప్రీస్కూల్ డే..


మడికొండ: చిన్నారులతో కార్పొరేటర్, టీచర్లు


సాయినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో..

వరంగల్: చిన్నారులకు ఆటపాటలతో అంగన్‌వాడీ టీచర్లు విద్యను అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. వరంగల్ ప్రాజెక్ట్ పైడిపల్లి సెక్టార్ 14వ డివిజన్ సుందరయ్యనగర్‌లో ప్రీస్కూల్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు కే.లత, కే.రత్నశ్రీ, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

64వ డివిజన్‌లో..

మడికొండ: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేసే సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి పిలుపునిచ్చారు. మడికొండ అంగన్‌వాడీ -6వ సెంటర్‌లో స్కూల్ డే నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ మధురిమ, సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, వసంత, మల్లీశ్వరి, రజిత పాల్గొన్నారు.

46వ డివిజన్ రాంపూర్‌లో..

46వ డివిజన్ రాంపూర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో స్కూల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 3ఏళ్ల నుంచి 6ఏళ్ల లోపు పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శారద, ఏఎన్‌ఎం సంగీత, జ్యోతి, మంజుల, పద్మావతి, స్వరూప, సంధ్యారాణి పాల్గొన్నారు.

రాయపుర సెక్టార్‌లో..

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ అర్బన్ ప్రాజెక్టు పరిధి రాయపుర సెక్టార్‌లోని ఇందిరానగర్, బ్రాహ్మణవాడ, మచిలీబజార్, సాయినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ప్రీస్కూల్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పిల్లలకు అసెస్‌మెంట్ కార్డులను అందజేశారు. ఆరోగ్యంగా, ప్రతిరోజు అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే పిల్లలకు ఉత్తమ విద్యార్థి అవార్డులను అందజేశారు. కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎం.జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు వాణి, మంగళగౌరి, కవిత, ఆయాలు, పాల్గొన్నారు.


చిన్నారులను అభినందిస్తున్న కార్పొరేటర్ ప్రవీణ్

35వ డివిజన్‌లో..

కాశిబుగ్గ: వరంగల్ 35వ డివిజన్ శివనగర్ -2 అంగన్‌వాడీ సెంటర్‌లో వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ 3నుంచి ఆరేళ్లలోపు పిల్లలందరిని అంగన్‌వాడీ ప్రీస్కూళ్లకు పంపాలని కోరారు. సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 28న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. భవానినగర్, హౌసింగ్ బోర్డు కాలనీ ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఒక ప్రకటనలో వివరించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



హన్మకొండ చౌరస్తా: హనుమకొండ అగ్నిమాపక శాఖ కేంద్రం అధికారి అంగోతు నాగరాజు ఆధ్వర్యంలో హనుమకొండలోని కళ్యాణ్ జ్యువెల్లరీ, కళ్యాణలక్ష్మి షాపింగ్ మాల్ వద్ద అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలు, జాగ్రత్తలపై గురువారం అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను ఆర్పే విధానం, నివారించే పద్ధతులు, ముందు జాగ్రత్త చర్యలను ఆయా షాపింగ్ మాళ్లలోని సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో షాపింగ్ మాళ్ల సిబ్బందితో పాటు అగ్నిమాపక శాఖ సిబ్బంది నరసింహ, రూప్‌సింగ్, యాకూబ్ పాల్గొన్నారు.

సర్వీస్ బెనిఫిట్స్ ఇప్పించండి


మాట్లాడుతున్న శేఖర్

నయీంనగర్: తనకు రావాల్సిన సర్వీస్ బెనిఫిట్స్ ఇప్పించాలని ఎన్పీడీసీఎల్‌లో లైన్‌మెన్‌గా పనిచేసిన డి.శేఖర్ అభ్యర్థించారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 327-యూనియన్ నాయకులు తనపై కుట్రపూరితంగా కక్షకట్టి తనకు రావాల్సిన సర్వీస్ బెనిఫిట్స్ రాకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వేడుకున్నారు.

మీసేవ కేంద్రం ఏర్పాటు



కరీమాబాద్: గుడిసెవాసులకు జీఓ నంబర్లు 58, 59 ప్రకారం పట్టాలకు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి సూచించారు. డివిజన్ పరిధిలోని నానావియాతోటలో ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని గురువారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. గుడిసెవాసులకు స్థలాలకు సంబంధించి పట్టాలిప్పించేందుకు ఎమ్మెల్యే నరేందర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. కృష్ణ, అబ్బాస్, సాంబయ్య, తిరుపతమ్మ, అనూష, స్వరూప, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలి



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరికి కనీస వేతనం చట్టం అమలు చేయాలని ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు రవి డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో యూనియన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మే డేను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ కేయూ అధ్యక్షుడు రాంచందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, బాధ్యులు పల్లం రాజు, సంఘాల రాజు, మొగిలి రాజేందర్, జి.రాజు, మధు, సంగాల శ్రీనివాస్, శోభ, సందీప్, కృష్ణ, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని వినతి



ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేట, ఆర్టీఏ జంక్షన్, లేబర్ అడ్డాల్లో పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని రంగశాయిపేట కాలనీ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కర్నె రవీందర్ కోరారు. ఈమేరకు బల్దియా అధికారులకు రంగశాయిపేట కాలనీ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా లేబర్ అడ్డాల్లో భవన నిర్మాణ కార్మికుల కోసం పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరశురాములు, నాగబండి శ్రీనివాస్ గుప్తా, బూర హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజు వసూలు చేస్తున్నా పట్టింపేది?


ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు

కేయూ క్యాంపస్: నగరంలో పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నా, సమ్మర్ క్యాంపుల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నా విద్యాశాఖాధికారులు పట్టించుకోవడం లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) నాయకులు విమర్శించారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించినా పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు క్లాస్‌లు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, భగత్, ప్రదీప్, రూపేష్, నవీన్, సందీప్, రాజ్‌కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జువైనల్ హోమ్‌కు మైనర్లు

కాజీపేట: ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన నలుగురు మైనర్లను జువైనల్ హోమ్‌కు గురువారం తరలించినట్లు కాజీపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. సీపీ ఏవీ.రంగనాథ్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పట్టుబడిన నలుగురు మైనర్లను జువైనల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు, యజమానులకు జరిమానా విధించనున్నట్లు వివరించారు.

వ్యక్తి అదృశ్యం

రామన్నపేట: గడబోయిన లింగయ్య (58) కనిపించడం లేదని బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిల్వాయి గ్రామానికి చెందిన లింగయ్య సంవత్సర కాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఈనెల 26న బయటకు వెళ్లాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో లింగయ్య కుమారుడు భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి


టగ్ ఆఫ్ వార్‌లో తలపడుతున్న విద్యార్థులు

హన్మకొండ చౌరస్తా: బాలల సంరక్షణ కేంద్రాల్లోని బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సీడబ్ల్యూసీ చైర్మన్ చందర్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి సబిత సూచించారు. హనుమకొండ కంచరకుంటలోని విలియంకేరీ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో గురువారం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుందని చెప్పారు. బాలల పరిరక్షణ అధికారి సంతోష్, బాలల రక్షా భవన్ కోఆర్డినేటర్ శిరీష, సీడబ్ల్యూసీ సిబ్బంది సుధాకర్, దామోదర్, రాజేంద్రప్రసాద్, హైమావతి పాల్గొన్నారు.

ఇంటి నంబర్ కేటాయించి కూల్చివేస్తారా?


బాధితులకు మద్దతు తెలుపుతున్న నాయకులు

వరంగల్ అర్బన్: ఏడేళ్ల క్రితం 12-8-250/1/ఇ అనే ఇంటి నంబర్ కేటాయించి, ఆ ఇంటి ప్రహరీని బల్దియా డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూల్చివేయడాన్ని నిరసిస్తూ బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట బాధితులు దీక్ష చేపట్టారు. ఈమేరకు దీక్షకు బీజేపీ నాయకులు గురువారం మద్దతు తెలిపారు. బాధితులు గాయిత్రి జోషి, జుగల్ పాండే, జ్యోతి జోషికి న్యాయం చేయాలని నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ 656, 657, 658 సర్వే నంబర్లలోని గోదాంలో స్వీట్ హౌస్ నడుపుతున్నారని పేర్కొన్నారు. వారి నుంచి ఇంటి పన్ను కూడా వసూలు చేస్తున్న అధికారులు.. ప్రహరీని ఎలా కూల్చేస్తారని ప్రశ్నించారు. ధర్నాలో నాయకులు రత్నం సతీష్ షా, కుసుమ సతీష్, సముద్రాల పరమేశ్వర్, జలగం రంజిత్, బాకం హరిశంకర్, పొట్టి శ్రీనివాస్ గుప్త, రోహిత్ ఉన్నారు.

ఆస్పత్రి నుంచి చిన్నారి సన డిశ్చార్జ్


చిన్నారిని పరామర్శిస్తున్న చంద్రశేఖర్, సిబ్బంది

ఎంజీఎం: ఈ ఏడాది జనవరిలో పతంగితో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తగిలి విద్యుదాఘాతంతో అపస్మారక స్థితిలోకి చేరి ఎంజీఎంలో చేరి చికిత్స పొందుతున్న హనుమకొండ మచిలీబజార్ చెందిన ఎండీ.సన ఆరోగ్యం మెరుగైంది. దాంతో చిన్నారి సనను గురువారం డిశ్చార్జ్ చేసినట్లు ఆర్‌ఎంఓ డాక్టర్ కె.మురళి తెలిపారు. అపస్మారక స్థితిలోకి వెళ్లి ఆస్పత్రిలో చేరిన సనను బర్న్స్ వార్డుకు తరలించిన చికిత్స అందించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రంగస్వామి, డాక్టర్ కవిత, డాక్టర్ విరాజ్ బృందం సభ్యులు మూడు మేజర్, నాలుగు మైనర్ సర్జరీలు చేశారని వివరించారు. ఈమేరకు గాయాల నుంచి కోలుకున్న చిన్నారిని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ గురువారం పరామర్శించారు. చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, మాజీ కార్పొరేటర్ విజయ్‌భాస్కర్ తరచుగా ఆస్పత్రిని సందర్శించి చిన్నారిని పరామర్శించినట్లు తెలిపారు.

'భరోసా సభ' పోస్టర్ల ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: హైదరాబాద్‌లో మే 7న నిర్వహించబోయే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్‌ఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, బీఎస్పీ వరంగల్ రీజియన్ సెక్రటరీ కన్నం సునీల్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈ ఆవరణలో సభ వాల్‌పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, రైతులు, ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులకు భరోసా ఇచ్చేందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు ముఖ్యఅతిథిగా ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి హాజరు కానున్నట్లు తెలిపారు.

ఐఎన్‌టీఎస్‌ఓ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ: ఐఎన్‌టీఎస్‌ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) ఫలితాల్లో హనుమకొండలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి పరీక్షను తమ పాఠశాలకు చెందిన 172 మంది విద్యార్థులు రాయగా, 158 మంది విజేతలుగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, ఐపీఎల్ శాఖ ఇన్‌చార్జ్ ఉదయ్‌భాస్కర్ తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో 6వ తరగతి విద్యార్థి పుల్లూరు గణేష్‌కు ల్యాప్‌టాప్, 7వ తరగతి విద్యార్థి హర్షిత్‌కృష్ణకు స్మార్ట్ వాచ్, 8వ తరగతి విద్యార్థి అరోన్ రాజా, 9వ తరగతి విద్యార్థిని అక్షజ సుహాసినికి ట్యాబ్‌లను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అందించారు. అలాగే, మరో 34 మంది గోల్డ్ మెడల్స్, 99 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్నారని ప్రిన్సిపాల్ సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధి రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

దేశానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదర్శం

వరంగల్ చౌరస్తా: దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలకు బీఆర్‌ఎస్ తెలంగాణ ప్రభుత్వం ఆదర్శమని పార్టీ నాయకుడు రాజనాల శ్రీహరి అన్నారు. బీఆర్‌ఎస్ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ చౌరస్తాలో గురువారం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలెపాక ప్రసాద్, బండ్ల సురేందర్, కుంభం శివపటేల్, సోలా విజయ్, కుమార్, సంజయ్, రామ్, కృష్ణ పాల్గొన్నారు.

గణనాథుడి కల్యాణం

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడి వివాహ వేడుకలను భక్తుల కోలాహలం మధ్య పండితులు నిర్వహించారు. వసంతోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంత మల్లయ్యశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో దేవతామూర్తులకు అర్చకులు, పండితులు గురువారం కల్యాణం జరిపించారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ కుట్ర

న్యూశాయంపేట: రాష్ట్రంలో మతవిద్వేషాలు సృష్టించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎండీ.తాజుద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో హిందూ, ముస్లింలు ఎంతో సఖ్యతగా కలిసిమెలిసి అన్నదమ్ముల్లా జీవిస్తున్నారని, ఇది చూసి ఓర్వలేని కేంద్ర హోంమంత్రి.. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.

మధుమేహం – చికిత్స విధానాలపై అవగాహన

హన్మకొండ చౌరస్తా: మధుమేహం – చికిత్స విధానాలపై హనుమకొండలోని కూరపాటి ఆస్పత్రిలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ కాలుకు మానని గాయాలు, మధుమేహం లక్షణాల గురించి వివరించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్థో సర్జన్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కాళ్లపై అధిక ఒత్తిడి పడడం వలన ఏర్పడే పుండ్లు, వాటి లక్షణాలు, మధుమేహం ఉన్న రోగులు ధరించాల్సిన పాదరక్షల గురించి వివరించారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ 38వ డివిజన్ రుద్రమాంబనగర్‌లోని టాలెంట్ హైస్కూల్ ప్రాంగణంలో పడమరకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంతర్జాతీయ స్థాయి విద్యనందించడం అభినందనీయం

కరీమాబాద్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో వరంగల్ లాంటి పట్టణంలో అంతర్జాతీయ స్థాయి విద్యనందించడం అభినందనీయమని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ప్రశంసించారు. వరంగల్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం బుధవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేషం అధ్యక్షత వహించగా ఏసీపీ కిషన్ హాజరై మాట్లాడారు. సరిగమప లిటిల్ చాంప్ విన్నర్ బేబి సాయివేద వాగ్దేవి తన పాటలతో అలరించగా, పాఠశాల విద్యార్థులు డ్యాన్స్‌లతో ఆకట్టుకున్నారు.

హైదరాబాద్‌కు తరలిన కారోబార్‌లు, బిల్ కలెక్టర్లు

హసన్‌పర్తి: హైదరాబాద్‌లో జరిగిన సమావేశానికి కారోబార్‌లు, బిల్ కలెక్టర్లు గురువారం తరలివెళ్లారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై హైదరాబాద్‌లో తెలంగాణ జేఏసీ సమావేశం నిర్వహించింది. ఈమేరకు తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్‌లు, బిల్ కలెక్టర్ల, వర్కర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతళ్ల సదానందం ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

కాజీపేట: కుశాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాటసారులకు కాజీపేట చౌరస్తాలో చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. 10వ డివిజన్ రాయపుర కాలనీకి చెందిన యువకులు మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో ఎం.కుశాల్, నల్ల ఓంకార్, వినయ్, రణధీర్, రోహిత్, సాయి, వసంత్, దివేంద్రనాథ్ పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళం

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ తిమ్మాపురం గ్రామంలో పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ.51,116 కమిటీ బాధ్యులకు గురువారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గురుస్వామి కాయిత వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు


సమావేశంలో మాట్లాడుతున్న గాదగోని రవి

వరంగల్ చౌరస్తా: ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే ఏకైక మార్గం అని ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం నీల రవీందర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యార్థుల్లో మనువాదాన్ని ఎక్కించేందుకు పాఠ్యాంశాల్లో ఉన్న హేతుబద్ధమైన డార్విన్ పరిణామ క్రమాన్ని కేంద్రం తొలగించడం ఆందోళనకరమన్నారు. రాష్ట్రంలోని బీఆర్‌ఆర్ ప్రభుత్వం సైతం నియంతృత్వ పోకడలతో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వస్కుల మట్టయ్య హంసారెడ్డి పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో నాటక ప్రదర్శన


నాటకం ప్రదర్శిస్తున్న బృందం సభ్యులు

కాజీపేట రూరల్: సికింద్రాబాద్ రైల్వే నుక్కట్ నాటక్ బృందం సభ్యులు ఆస్తుల పరిరక్షణపై కాజీపేట జంక్షన్‌లో రైల్వే గురువారం నాటకాన్ని ప్రదర్శించారు. రైళ్లపై రాళ్ల దాడి చేయరాదని, రైలు పట్టాలపై ప్రయాణించరాదని, రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద రైల్వే అధికారుల సూచనలు పాటించాలని, రైలు ప్రయాణంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులు ఇచ్చిన తినుబండారాలు తీసుకోరాదని, అనుమాన వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పలు అంశాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఆర్పీఎఫ్ ఏఎస్సై జావెద్ ఇక్బాల్, ఆర్పీఎఫ్ పోలీసులు, రైల్వే టీటీలు పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం..


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

హసన్‌పర్తి: ప్రతిగింజనూ కొనుగోలు చేస్తామని పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి అన్నారు. పెగడపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ముచ్చర్ల ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ సర్కారు రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. అలాగే, హసన్‌పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కార్పొరేటర్ శివకుమార్ ప్రారంభించారు. నాగారం, గంటూరుపల్లి, పెంబర్తి, జయగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, తదితరులు ప్రారంభించారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం


ఆట వస్తువులను అందజేస్తున్న అనితారెడ్డి

హన్మకొండ: వినియోగదారుల హక్కుల చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ కరుకాల అనితారెడ్డి అన్నారు. హనుమకొండ సుబేదారిలోని రెడ్డి సంక్షేమ సంఘం రెడ్డి హాస్టల్‌లో వినియోగదారుల చట్టం – హక్కులు, బాధ్యత అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ వస్తువు కొనుగోలు చేసినా రశీదు, వారంటీ, గ్యారంటీ కార్డులు తీసుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఇండోర్ గేమ్స్ మెటీరియల్, ఆట వస్తువులను అందించారు.